తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## ఎలక్ట్రికల్ బైక్‌లో మంటలు ...

నాయుడుపేట జూలై 21 ప్రభాతవార్త;
నాయుడుపేట పట్టణంలోని ఎమ్ఆర్ టైలర్ వీదిలో సోమవారం ఓఎలక్ట్రికల్ బైక్‌లో మంటలు



చెలరేగాయి. నాయుడుపేట పట్టణానికి చెందిన వెంకటేష్ అనే యువకుడు తనపనులు పూర్తిచేసుకొని ఒదుకాణం ఎదుట బైక్‌ను నిలిపివుండగా ఒక్కసారిగా ఎలక్ట్రికల్ బైక్‌లోని భ్యాటరీలో మంటలు చెలరేగాయి. పక్కనే ఉన్న స్థానికులు గుర్తించి మంటలను ఆపేందుకు ప్రయత్నించిన పలితం లేకుండ పోయింది. అప్పటికే ఎలక్ట్రికల్ బైక్ పూర్తిగా మంటలో కాలిపోయినట్లు వాహన దారుడు వాపోయాడు. దీంతో నాయుడుపేటలో ఎలక్ట్రికల్ బైక్‌లు వినియోగించేవారు ఎప్పుడు ఎలా ప్రమాదం

## పట్టపగలే రెండు ఇళ్లలో చోరీ

### - రూ. 45 వేల నగదు, 25 గ్రాముల బంగారం చోరీ

రొంపిచెర్ల, జులై 21, ప్రభాతవార్త:
పట్టపగలే రెండు ఇళ్లలో దొంగలు పడి బంగారు నగలు, డబ్బులను చోరీ చేసిన సంఘటన రొంపిచెర్ల మండలం చిచ్చిలివారి పల్లె గ్రామపంచాయతీ, రావిళ్ళవారి పల్లె గ్రామంలో సోమవారం మధ్యాహ్నం జరిగింది. బాధితుల కథనం మేరకు.. మోడెం రమణయ్య ఇంటికి బీగాలు వేసి వ్యవసాయ పొలం వద్ద వరి నాటు వేసేందుకు కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లారు. ఇదే అదునుగా చూసుకొని దొంగలు ఇంటి బీగాలు పగలగొట్టారు. మధ్యాహ్నం రెండు గంటలకు ఇంటికి వచ్చి చూడగా ఇంట్లో వస్తువులన్నీ చిందరవందరగా పడి ఉన్నాయని తెలిపారు. బీరువా బీగాలు పగలగొట్టి అందులోని రూ.40 వేల నగదు, 25 గ్రాముల బంగారు నగలు చోరీ చేశారని అన్నారు. అలాగే అదే గ్రామానికి చెందిన మోడం చిన్నస్వామి కూడా వ్యవసాయ పొలం వద్ద వెళ్లడంతో అతని ఇంటి తాళాలు కూడా పగలగొట్టి, బీరువా తాళాలు పగలగొట్టి అందులోని రూ.5 వేల నగదును చోరీ చేశారని తెలిపారు. ఈ విషయాన్ని బాధితులు రొంపిచెర్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# కమనీయం...కార్తికేయుని తెప్పోత్సవం




శ్రీకాళహస్తి, జూలై 21 ప్రభాతవార్త
శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధ ఆలయంగా విజ్ఞానగిరిపై వెలసిన సుబ్రమణ్యస్వామి ఆడికృత్తిక బ్రహ్మోత్సవాల్లోభాగంగా సోమవారం రాత్రి బాబుఅగ్రహారం వద్ద ఉన్న నారదపుష్కరిణిలో నిర్వహించిన తెప్పోత్సవం కన్నులపండువగా సాగింది. స్వామి అమ్మవార్ల అలంకారాన్ని చూసిన జనం మది పులకించింది. సాధారణంగా ఉత్సవాల్లో బాణసంచా ప్రత్యేక ఆకర్షణగా ఉండేది. అయితే దేవాదాయశాఖ కమిషనర్ ఉత్తర్వులతో బాణసంచాను నిషేధించారు. దాంతో తెప్పోత్సవం పేలవంగా సాగుతుంది. దేవస్థానం అధికారులు, పోలీసులు ముందుజాగ్రత్తగా ఎన్నో జాగ్రత్తలు తీసుకున్నారు. అయితే గతంతో పోల్చుకుంటే తెప్పోత్సవానికి జనం బాగా తగ్గారు. ఉత్సవాల్లో అలంకారాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఆలయం నుంచి రాత్రి వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం స్వామిని శూలం పూల అలంకారాల్లో ఊరేగింపుగా తెచ్చారు. పట్టణంలోని తేరువీధి, నెహ్రూవీధి, సినిమావీధి నుంచి నారదపుష్కరిణికి స్వామి అమ్మవార్లను చేర్చారు. అక్కడ తయారు చేసిన తెప్పలో ప్రతిష్టించారు.

### కన్నుల పండువగా . . .

శ్రీకాళహస్తీశ్వరాలయంలో జరిగే ఉత్సవాల్లో మహాశివరాత్రికి, ఆడికృత్తికకు నారదపుష్కరిణిలో తెప్పోత్సవం నిర్వహించటం ఆనవాయితి. మహాశివరాత్రికి రెండు ఆడికృత్తికకు ఒక తెప్పను రూపకల్పన చేస్తారు. ఉత్సవాలకు భక్తుల భక్తి భావం పెరుగుతుంది. ఎంచక్కా శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి తీసుకొచ్చిన స్వామి అమ్మవార్లను తెప్పల్లో ప్రతిష్టించారు. ఉదయం నుంచి ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి, డెప్యూటి ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఇఇ మురళీధర్‌రెడ్డి, డిఇఇ శ్రీనివాసులురెడ్డి వారి సిబ్బంది తెప్పోత్సవంకు సంబంధించి సమీక్షించారు. ట్రయల్ రన్ తిరిగారు. కోనేరులో నీరు తక్కువగా ఉండటంతో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా ముందుజాగ్రత్త చర్యలు తీసుకున్నారు.

### తెప్పోత్సవం:

ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి ఆలయ ప్రధానార్చకులు డాక్టర్ స్వామినాధన్, పర్యవేక్షణలో వేదపండితులు వేదమంత్రాల్ని వేదమంత్రాల్ని పఠిస్తుండగా తెప్పోత్సవం కన్నులపండువగా సాగింది. ఈ కార్యక్రమాల్లో బొజ్జల కుటుంబబ నుంచి శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ, ఇఓ డి.బాపిరెడ్డి దంపతులు డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి దంపతులు ఇఇ మురళీ ధర్‌రెడ్డి, ఉభయదారులు ఆనంద్ గుప్తా కుటుంబ సభ్యులు, ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ అలంకార గురుకుల్ సురేష్ గురుకుల్ తెప్పల మీద హారతులిస్తూ కనువిందు చేయగా వేదపండితుల వేద పఠనంతో నారద పుష్కరిణి మార్మోగింది. డివైయస్‌పి నరసింహామూర్తి, సిఐలు డి.గోపి, నాగార్జున్‌రెడ్డి, తిమ్మయ్య లు వారి సిబ్బంది చక్కగా బందోబస్తును నిర్వహించారు.

## కన్నుల పండువగా స్కందుని రథోత్సవం:



శ్రీకాళహస్తి, జూలై 21 ప్రభాతవార్త
శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న విజ్ఞాన గిరిపై వెలసిన కుమారస్వామి ఆలయంలో జరుగుతున్న మహోత్సవాలు, చెంగల్వరాయస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం ఉదయం రథోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. ఉదయం ఆలయ అలంకార మండపంలో వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం స్వామిని చక్కగా ఆలంకరించారు. ఆలయాధికారులు హారతులిచ్చి గ్రామోత్సవానికి బోయిలు మోసుకుంటూ శివయ్య గోపురం నుంచి రాయల వారి గోపురం గుండావాహనాల మండపం వద్దకు చేర్చారు. అక్కడ వేదపండితుల వేద మంత్రాలతో స్వామి అమ్మవార్లను రథంలో ప్రతిష్టించారు. ఇక్కడ నుంచి రథోత్సవం ప్రారంభించారు. రథోత్సవంలో ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డి, సూపరింటెండెంట్ నాగభూషనం యాదవ్, దఫేదార్ రాజా, టెంపుల్ ఇన్సెపెక్టర్ సుదర్శనం వెంటరాగా కన్నుల పండువగా రథోత్సవం సాగింది.

### అలిపిరిలో బేస్‌క్యాంపు

# ఏర్పాటుకు అడుగులు



ప్రభాతవార్తప్రతినిధి–తిరుమల:
తిరుమల విజన్ 2047 అమలులో భాగంగా శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం దేశం నలుమూలల నుండేగాక విదేశాల నుండి విచ్చేస్తున్న భక్తులకు వసతి, దర్శన సదుపాయాలు మరింత సులభం చేయడానికి వీలుగా అలిపిరి వద్ద బేస్‌క్యాంపు ఏర్పాటుకు టిటిడి కార్యాచరణ రూపొందించింది. సుమారు 15హెక్టార్ల విస్తీర్ణంలో అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించారు. ఇక్కడే భక్తులకు వసతి సౌకర్యంతో బాటు దర్శన టిక్కెట్లు, టోకెన్లు జారీచేసే కౌంటర్ల ఏర్పాటుకు నిర్ణయించారు. ఇందుకు అన్ని సమకూర్చేలా టిటిడి అధికారులు ముందుకు కదులుతున్నారు. శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి ప్రతిరోజూ లక్షమందివరకు భక్తులు వస్తున్నారు. కొండపై 40వేలమంది భక్తులు రద్దీ పెరిగితే వైకుంఠమ్ 1,2 క్యూకాంప్లెక్స్ క్యూలైన్లు నిండిపోయి వెలుపలకు క్యూలైన్లు విస్తరిస్తున్నాయి. విపరీతమైన రద్దీతో శ్రీవారి దర్శనానికి 20గంటల నుండి 30గంటల సమయం పడుతోంది. దీంతో రద్దీకి అనుగుణంగా టిటిడి కొన్ని ప్రత్యామ్నాయ చర్యలు, నిర్ణయాలు తీసుకుంటోంది. భక్తులు తిరుమలకు చేరుకుంటే వీలైనంత వరకు త్వరగా నాలుగైదు గంటల్లోనే దేవుని దర్శనం చేయించేలా కృత్రిమమేధ(ఏఐ)ఆధారిత సేవలను ప్రారంభించాలని ఆలోచన ఉంది. ఇదే సమయంలో తిరుపతి అలిపిరిలో బేస్‌క్యాంపు ఏర్పాటు చేయడం వల్ల వసతి, దర్శన కౌంటర్లు అందుబాటులోకి తీసుకువస్తే సుమారు 30వేలమంది వరకు భక్తులు ఈ క్యాంప్‌లోనే ఉండేందుకు వీలుంటుంది. కొండపై రద్దీని నియంత్రించేందుకు వీలుగా అలిపిరిలో బేస్‌క్యాంపు ఏర్పాటుపై దృష్టి సారిస్తున్నారు. తిరుమలలో విజన్ 2047కి శ్రీకారం చుట్టేలా పనులు చేపట్టేందుకు ప్రస్తుత టిటిడి బోర్డు ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఈఓశ్యామల రావు, అదనపుఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి సమన్వయంతో వ్యవహరిస్తున్నారు. 40వేలమంది నుండి 50వేలమంది వరకు భక్తులకు వసతి తిరుమలలోనే పొందుతున్నారు. ఆపై భక్తులు కొండకు చేరుకున్నా ఆరుబయట, ఖాళీస్థలాల్లో, ఉద్యానవనాల్లో విశ్రాంతి తీసుకోవడం, తలదాచుకోవడం కనిపిస్తుంది. భక్తులకు సంతోషకరమైన దర్శనంతోబాటు సంతృప్తికర వసతి కల్పించేందుకు బేస్‌క్యాంపు ప్రధానంగా నిలవనుంది.

## పేదరిక నిర్మూలన ప్రభుత్వ లక్ష్యం

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్

వెంకటగిరి, జూలై 21, ప్రభాతవార్త
పేదరిక నిర్మూలన ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ తెలిపారు. మండలంలోని మొగలగుంట గిరిజన వాడలో టీవీఎస్ సేవా సంస్థ వారు 48 లక్షల రూపాయలతో గురుగింజ కాలువపై నిర్మించిన వంతెనను ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణతో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పి ఫోర్ పథకం ద్వారా దారిద్ర రేఖకు దిగువనున్న పేదలందర్నీ సంస్థల వారు దత్తత తీసుకొని ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యం అన్నారు. టీవీఎస్ సమస్త వారు 1900 కుటుంబాలను దత్తత తీసుకొని వారికి జీవనోపాధి కల్పిస్తారని ముందుకు వచ్చారని తెలిపారు. టీవీఎస్ సంస్థ చేస్తున్న సేవలు అభినందించదగ్గ విషయం అన్నారు. గురువింద కాలువ నిర్మించిన వంతెన వల్ల ఏడు గ్రామాలకు ఉపయోగపడుతుందని తెలిపారు, ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ టీవీఎస్ సమస్య వారు గిరిజన అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నట్టు తెలిపారు. గ్రామస్తులు రోడ్డు కావాలని కోరారని ఆరు నెలల్లో వేయిస్తానని తెలిపారు.

## రాష్ట్రంలో రామరాజ్య పాలన నడుస్తోంది

### పంబలేరు బ్రిడ్జి, రైల్వే వంతెననిర్మాణాని పూర్తి చేస్తాం - మంత్రి బిసి జనార్దన్ రెడ్డి



చిల్లకూరు, జూలై 21, ప్రభాతవార్త
రాష్ట్రంలో రౌడీ పాలనకి స్వస్తి పలికి రామ రాజ్యపాలన నడుస్తుందని రాష్ట్ర మంత్రి, సుపరిపాలన తొలి అడుగు అబ్జర్వర్ బిసి జనార్దన్ రెడ్డి అన్నారు. సోమవారం గూడూరు పట్టణంలోని జనార్దన్ రెడ్డి కాలనీలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్‌తో కలిసి ఇంటింటికి వెళుతూ సంవత్సర కాలంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. ఒకే కుటుంబంలో ఐదు మంది పిల్లలకి తల్లికి వందనం నగదు అకౌంట్లో జమ అయిందని విద్యార్థి తల్లిదండ్రులు ఆనందం ఉందని మంత్రి కితెలిపారు అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంతో మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గంలో గత ప్రభుత్వ హయాంలో రహదారులు పూర్తిగ దెబ్బతిన్నాయని ఐదు సంవత్సరాలు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అయినా అనంతరం నుండి ఇప్పటి వరకు వేల కిలోమీటర్లు రహదారులు ఏర్పాటు చేయడం వాహనదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నా రు. గతంలో పంపలేరు బ్రిడ్జి కొంతమేరకు అసంపూర్తిగా నిర్మాణం ఆగిపోవడం జరిగిందని ఇప్పుడు మంత్రిగా నేను స్వయంగా వచ్చి పరిశీలించడం పూర్తి నిర్మాణం చేపట్టాలంటే మరో 9 కోట్లు ఖర్చు అవుతుందని ఆర్ అండ్ బి అధికారులు నా దృష్టికి తీసుకురావడం జరిగిందని వెంటనే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి త్వరలో నిధులు మంజూరు అయ్యేందుకు కృషి చేస్తామన్నారు. అదే విధంగా రైల్వే వంతెనకూడా అసంపూర్తిగా ఉందని కేంద్ర దృష్టికి తీసుకొని పోయి అది కూడా పూర్తి చేసేందుకు సహకరిస్తామన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుంటే జగన్మోహన్ రెడ్డి ఓర్వలేక లేనిపోని రాద్ధాంతాలు చేయడం మానుకోవాలన్నారు. మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి అధికారులు ప్రముఖ పరిశ్రమవేత్త స్థానం కె నానాజీ నాయకులు ఆరికట్ల మస్తాన్ నాయుడు, అల్లూరు కరుణాకర్ రెడ్డి మట్టం శ్రావణి రెడ్డి, గుండాల శ్రీదేవి, గుండాల భారతి, దువ్వూరు రాజశేఖర్ రెడ్డి, పులిమి శ్రీనివాసులు, కొండూరు వెంకటేశ్వర్లురాజు, సేలం కిరణ్ కుమార్, అబ్దుల్ రహీం, ఏసుపక పెంచలయ్య, బిల్లు చెంచురామయ్య, నేలబల్లి భాస్కర్ రెడ్డి, పూడిపర్తి ప్రవీణ్ కుమార్ రెడ్డి, సిఐలు శేఖర్ బాబు, కిషోర్ బాబు, మరి కొంతమంది సీరియల్ నాయకులు పాల్గొన్నారు.

### సిపిఐ పతాకాలతో

## ఎరుపెక్కిన రేణిగుంట..




రేణిగుంట జూలై 21 ప్రభాతవార్త
రేణిగుంట పట్టణం నందు సోమవారం భారత కమ్యూనిస్టు పార్టీ 12వ మహాసభ విజయవంతంగా ప్రారంభమైంది. రేణిగుంట ప్రధాన వీధుల్లో సిపిఎం పార్టీ నేతలు కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. అరుణ వర్ణ పథకాలతో రేణిగుంట పురవీధులు ఎరుపెక్కాయి. లాల్ సలాం అంటూ సిపిఐ శ్రేణులు నినాదాలు చేశారు. మహాసభలకు సిపిఐ అనుబంధ కార్మిక, కర్షక సంఘాలు పాల్గొన్నాయి. రేణిగుంట పంచాయతీ కార్మికులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సభకు తరలివచ్చారు. ఈ సందర్భంగా పలువురు సిపిఐ నాయకులు మాట్లాడుతూ పేద ప్రజలకు సిపిఐ అండ ఎప్పటికీ ఉంటుందన్నారు. పీడిత తాడిత బడుగు బలహీన వర్గాల కోసం పార్టీ ఎన్నో త్యాగాలు చేసిందన్నారు. ఇప్పటికీ అందరికీ సమాన హక్కులు కావాలంటూ పోరాడుతున్న పార్టీగా అభివర్ణించారు. కార్యక్రమంలో రాష్ట్ర సభ్యులు హరినాథ్ రెడ్డి, జిల్లా సెక్రెటరీ మురళి, ఏఐటీయూసీ జిల్లా సెక్రెటరీ రాధాకృష్ణ, నాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి పెంచలయ్య, శ్రీకాళహస్తి నియోజకవర్గం సిపిఐ ఇన్చార్జి గురవయ్య, ఏఐటీయూసీ నాయకులు వైఎస్ మణి, సిపిఐ సీనియర్ నాయకులు మురళి, సిపిఐ మండల అధ్యక్షుడు కార్తీక్, రేణిగుంట పంచాయతీ ఏఐటీయూసీ కార్యదర్శి సుబ్బరాజు, ఉప కార్యదర్శి రమణ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం కేసులో
## శ్రీకాళహస్తి వాసి కలకలం



శ్రీకాళహస్తి, జూలై 21 ప్రభాతవార్త
రాష్ట్రంలో హాట్‌టాపిక్‌గా మారిన మద్యం కుంభకోణంలో ఏ10గా ఎఫ్ఐఆర్‌లో శ్రీకాళహస్తి వాసి నమోదు చేసారు. దాంతో సోమవారం పట్టణంలో కలకలం రేపింది. రాష్ట్రంలో వైకాపా హాయాంలో సాగిన మద్యం కుంభకోణంలో సిట్ విచారణజరుపుతుంది. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి వాసి ఎస్‌కె సైఫ్ అహమ్మద్‌ను ఏ10గా నమోదు చేసారు. దాంతో ఇతను ఎవరు? అనే చర్చ జరుగుతుంది. ఈ నేపథ్యంలో రాజ్‌కసిరెడ్డికి సైఫ్ అహమ్మద్ ఎలా తెలుసు? ఎవరు పరిచయం చేసారనే విషయాలను సిట్ నిగ్గు తేల్చాలని రాష్ట్ర తెలుగుదేశం కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ ఎం.ఉమేష్‌రావు వారి సహచరులు సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రశ్నించారు. ఈ కేసులో రాజ్‌కసిరెడ్డికి పరిచయం చేసిన శ్రీకాళహస్తి డాన్ ఎవరు అని ప్రశ్నించారు. కరోనా సమంయలో శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలో ఉన్న మద్యం విక్రయశాలలో ఉన్న లక్షలాది రూపాయల మద్యం స్థాక్ పక్కదాని పట్టటం, దానిని ఎలుకలు, పందికొక్కులు తాగేశాయని చెప్పి కనీసం విచారణ కూడా లేకుండా చేసినసంఘటనపై సిట్ దర్యాప్తులో చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు వివరించారు. విలేకరుల స మావేశంలో ఉమేష్‌రావుతో పాటు మిన్నల్‌ర వి, మునిరాజయాదవ్, వజ్రం కిషోర్, కోట చంద్రశేఖర్, బీమాల భాస్కర్‌ముదిరాజ్ పాల్గొన్నారు.

# పక్కాగా సమస్యలకు పరిష్కారం

### - కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశం

చిత్తూరు, జులై 21 ప్రభాతవార్త:
ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి సమస్యలపై అందిన అర్జీలను క్షేత్ర స్థాయిలో పక్కాగా పరిశీలించి సత్వరం పరిష్కరించాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని నూతన సమావేశభవనంలో కలెక్టర్ సుమిత్‌కుమార్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంకు హాజరై ప్రజల నుండి సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఈ కార్యక్రమంలో ప్రజల నుండి అందిన అర్జీలను నాణ్యతతో గడువులోపు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా స్థాయి అధికారులు మండల స్థాయి అధికారులతో సమావేశాలు నిర్వహించి ప్రజా ఫిర్యాదుల



పరిష్కార వేదిక అర్జీలపై సమీక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జి.విద్యా ధరి, ట్రైనీ కలెక్టర్ నరేంద్రపాడెల్, జిల్లా రెవెన్యూ అధికారి మోహన్‌కుమార్, చిత్తూరు ఆర్డీఓ శ్రీనివాసులు, డిప్యుటీ కలెక్టర్ విజయలక్ష్మీ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## గంటకు ముందే ఆర్జీదారుల వినతులకు బ్రేక్

తిరుపతి కలెక్టరేట్, ప్రభాతవార్త ః
తిరుపతి జిల్లా కలెక్టం వెంకటేశ్వర్ నేతృత్వంలో ప్రతి సోమవారం ఎంతో కుషీగా అర్జీదారులు వారి బాధలను కలెక్టర్, సంబంధిత డెప్యూటీ కలెక్టర్లుకు వినతులను అందించడంతో ఎంతో కుషీగా ఉల్లా సంగా ఉండేవారు. ఈ సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) వెలవెలపోయింది. కలెక్టర్ ఉన్నంత సేపు అర్జీదారులతో కలెక్టరేట్ కాస్త గజిబిజిగా ఉంది. అయితే కలెక్టర్ అర్జీలను స్వీకరించడం లేదంటే ఫిర్యాదుదారులు, అర్జీదారుల్లో కాస్త నిరుత్సాహం కలుగుతోంది. అసలు తాము ఇచ్చిన అర్జీలకు తగు న్యాయం జరు గుతుందా...?అనే విషయంలో అర్జీదారులు ఆందోళన చెందుతున్నారు. సోమవారం జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో ప్రోటోకాల్‌పై కలెక్టర్ పీజీఆర్ఎస్‌ను వెళ్ళి పోవడంతో ఒక గంట ముందే సంబంధిత డెప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు వెళ్ళిపోవడంతో అర్జీదారులు కొంత మంది తమ వెంట తీసుకుని వచ్చిన అర్జీలను ఇవ్వలేక వెను తిరిగి వెళ్ళిపోయారు. సోమవారం జరిగిన పీజీఆర్ ఎస్ కార్యక్రమం జరిగింది. దీంతో కలెక్టరేట్ వచ్చిన అర్జీదారుల సంఖ్య కూడా తగ్గడంతో పాటు సోమవారం రైతులు, షికారీల రెండు పెద్ద సమస్యలతో పీజీఆర్ఎస్ కార్యక్రమం ఒక గంట ముందే ముగిసిందని చెప్పక తప్పదు. సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గం టల వరకు పీజీఆర్ఎస్ కార్యక్రమం జరిగి ఉంటే మరింత మంది అర్జీ దారులు వారి సమస్యలను చెప్పకుంటారని అర్జీదారులు, ఫిర్యాదుదారుల నుంచి వినిపిస్తున్న వ్యాఖ్యలు. ఆ దిశగా జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు స్పందించి ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తారని ఆశిద్ధాం.

## ఎర్రచందనం కేసులో
## ఐదేళ్లు జైలు శిక్ష

### మూడు లక్షలు జరిమాన

రొంపిచెర్ల, జులై 21, ప్రభాతవార్త:
ఎర్రచందనం కేసులో ఇద్దరు నిందితులకు ఐదేళ్ల జైలు శిక్ష, మూడు లక్షల జరిమానా విధిస్తూ తిరుపతి జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి ఎ. నరసింహమూర్తి సోమవారం తీర్పు చెప్పారు. డిప్యూటీ రేంజ్ అధికారి బాబు ప్రసాద్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి... 2018వ సంవత్సరం జూలై 3న బెంగళూరుకు చెందిన టి.మునియప్ప, ఎం. మంజునాథలు ఆరు ఎర్రచందనం దొంగలను తరలిస్తుండగా రొంపిచెర్ల మండలం, మోటుమల్లెల గ్రామపంచాయతీ, పెండ్లికణం గుడి సమీపంలో అప్పటి రేంజ్ ఆఫీసర్ రామ్లా నాయక్, సెక్షన్ ఆఫీసర్ చిన్నబాబు, బీట్ ఆఫీసర్ జగదీష్ దాడి చేసి పట్టుకున్నారు.

నిందితులపై కేసు నమోదు చేసి ఆరు ఎర్రచందనం దొంగలను స్వాధీనం చేసుకొని నిందితులతో పాటు కోర్టుకు అప్పగించారు. కోర్టులో జరిగిన విచారణలో నిందితులు దోషులని తేలడంతో జడ్జి ఐదేళ్ల జైలు శిక్ష, మూడు లక్షల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. నిందితులను నెల్లూరు జిల్లా సెంట్రల్ జైలుకు తరలించారు.

## ప్రశ్నించిన వారిపై తప్పుడు కేసులు

**- వైకాపా మండల పార్టీ అధ్యక్షుడు తులసీయాదవ్**



పాలసముద్రం, జులై 21 ప్రభాతవార్త: తెలుగుదేశం ప్రభుత్వంలో అన్యాయాలు, అక్రమాలను ప్రశ్నిస్తున్న వారిపై తప్పుడు కేసులు బనాయించి వేధింపులకు పాల్పడుతున్నారని మండల వైకాపా అధ్యక్షులు తులసీయాదవ్, జడ్పీటీసీ అన్బుగలన్‌లు ధ్వజమెత్తారు. రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి అరెస్టు అన్యాయమని పేర్కొంటూ సోమవారం మండల వైకాపా అధ్యక్షులు తులసీయాదవ్, జడ్పీటీసీ అన్బుగలన్‌లు విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రశ్నించిన వారిని భయభ్రాంతులకు గురి చేసి తప్పుడు కేసులు పెడుతోందని ధ్వజమెత్తారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబంను లక్ష్యంగా చేసుకుని తెలుగుదేశం ప్రభుత్వం ఆ కుటుంబ సభ్యులపై తప్పుడు కేసులు పెడుతోందన్నారు. ఎంపీ మిథున్‌రెడ్డిపై అక్రమంగా మద్యం కేసు బనాయించి అరెస్టు చేశారని ఆరోపించారు. ఈ సమావేశంలో వైకాపా నాయకులు పోలయ్య, బాబు, తిరుమళ్ళ, చిన్నపయ్యన్, లక్ష్మణన్, రవిరెడ్డి, పయణి, సత్యరాజ్, చిన్నప్పరాజా, ఆరుముగం తదితరులు పాల్గొన్నారు.

## ఐరాల సింగిల్ విండో అధ్యక్షుడిగా హేమాద్రినాయుడు ప్రమాణస్వీకారం

ఐరాల, జులై 21 ప్రభాతవార్త: ఐరాల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం( సింగిల్ విండో) అధ్యక్షుడిగా తిరుమలయ్యగారిపల్లెకు చెందిన హేమా ద్రి నాయుడు సోమవారం ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. జిల్లాలోని పలు సింగిల్ విండోలకు పాలకవర్గంలను నియమిస్తూ ప్రభుత్వం ఈనెల 14న ఉత్తర్వులు జారీ చేసింది. ఈమేరకు ఐరాల సింగిల్ విండో అధ్యక్షుడిగా తిరుమలయ్యగారిపల్లెకు చెందిన హేమాద్రినాయుడును



నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈమేరకు సోమవారం ఐరాలలోని సింగిల్ విండో భవనంలో ఆయన ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగిల్ విండో అభివృద్ధికి, సింగిల్ విండో పరిధిలోని రైతుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల టీడీపీ మాజీ అధ్యక్షుడు గిరిధర్‌బాబు, మాజీ జడ్పీటసీ ఎం.లత, సింగిల్ విండో కార్యదర్శి మేమాచలపతినాయుడు, మండల టీడీపీ నాయకులు దేవరాజ్, రంజిత్‌రెడ్డి, వాసురెడ్డి, ప్రహ్లాదనాయుడులతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## శ్రీరామాలయ పునర్నిర్మాణానికి 88 లక్షలు నిధులు మంజూరు



తవణంపల్లె, జులై 21 ప్రభాతవార్త: మండలంలోని వెంగంపల్లెలో వెలసిన శ్రీసీతా రాములవారి దేవాలయం పునర్నిర్మాణానికి దేవాదాయశాఖ 88 లక్షల రూపాయల నిధులను మంజూరు చేస్తూ ఆశాఖ కమీషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. వెంగంపల్లె గ్రామంలో సుమారు 150 ఏళ్ళ క్రితం నిర్మించిన పురాతన శ్రీసీతా రాములవారి ఆలయం వుంది. ఈఆలయ ప్రస్తుతం శిథిలావస్తకు చేరుకుంది. దీనితో సుమారు 1.10 కోట్లు రూపాయల వ్యయ అంచనాలతో ఆలయ పునర్నిర్మాణానికి గ్రామస్థులు ప్రణాళికలు సిద్దం చేశారు. ఈమేరకు ఆలయ పునర్నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని గ్రామస్థులు దేవాదాయశాఖకు వినతిపత్రం అందజేశారు. ఈమేరకు ఆలయ పునర్నిర్మాణానికి అవసరమైన నిధుల్లో 88 లక్షల రూపాయల కామన్ గుడ్ ఫండ్ (సీజీఎఫ్) నిధులను మంజూరు చేస్తూ దేవాదాయశాఖ కమీషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. మిగిలిన 22 లక్షలను గ్రామస్థులు మ్యాచింగ్ గ్రాంట్‌గా సమకూర్చుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. దేవాదాయశాఖ నుండి నిధులు మంజూరు కావడంతో ఆలయ పునర్నిర్మాణ పనులను త్వరలో చేపట్టనున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

## చిత్తూరు కోర్టుకు హాజరైన కుప్పం తెదేపా నేతలు

కుప్పం, జులై 21 ప్రభాతవార్త

కుప్పం నియోజకవర్గంకు చెందిన పలువురు తెలుగుదేశం పార్టీ నేతలు సోమవారం చిత్తూరు కోర్టుకు వాయిదా నిమిత్తం హాజరయ్యారు. సిఎం చంద్రబాబునాయుడు ప్రతిపక్షనేతగా ఉన్న సమయంలో రామకుప్పం మండలం కొల్లుపల్లి వద్ద జరిగిన సంఘటనల్లో అప్పట్లో



తెదేపా శ్రేణులపై హత్యాయత్నం, ఇతర కేసులు నమోదైనాయి. ఈ కేసు విచారణ నిమిత్తం సోమవారం దేశం నేతలు చిత్తూరు కోర్టుకు వెళ్లి వాయిదాకు హాజరయ్యారు. సిఎం చంద్రబాబు నాయుడు పిఎ మనోహర్, టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారా ం, నేతలు మునస్వామి, సత్యేంద్రశేఖర్, ఉయ్యాల జయరాంరెడ్డి, విశ్వనాథనాయుడు, జయశంకర్, మంజు, లోకేష్, సుబ్బు, చెక్కునత్తం మణి, జాకీర్, మణి, పట్ర నారాయణ, అప్పు, మునెప్ప తదితరులు హాజరయ్యారు.

## బాలికల హాస్టల్‌ను తనిఖీ చేసిన వైస్‌ఛాన్సలర్

కుప్పం, జులై 21 ప్రభాతవార్త



ద్రవిడ వర్సిటీ ప్రాంగణంలోని బాలికల హాస్టల్‌లో సోమవారం వర్సిటీ ఉపకులపతి ఆచార్య ఎం. దొర స్వామి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగా హాస్టల్‌లో ఉన్న సౌకర్యాల గురించి, సమస్యల గురించి అడిగితెలుసుకున్నారు. అనంతరం విద్యార్థినులతో కలసి అల్పాహారం తీసుకు నినాణ్యత ‸నుపరిశీలించారు. హాస్టల్ లో ఏదేని సమస్యలు వస్తే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఆయన విద్యార్థినులకు సూచించారు.

## లయన్స్‌క్లబ్‌చే ఉచిత గుండె పరీక్ష శిబిరం

కుప్పంరూరల్, జులై 21 ప్రభాతవార్త

కుప్పం లయన్స్‌క్లబ్, అల్టియస్ హాస్పిటల్స్, బ్రెయిన్స్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి అధ్వర్యంలో ఈనెల 27వతేది కుప్పంలోని బిఆర్‌డి మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిలో ఉచిత గుండెపరీక్ష, నాడీ వ్యవస్థ పరీక్ష శిబిరం నిర్వహిస్తున్నట్లు లయన్స్‌క్లబ్ సలహాదారు మహేష్ తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిబిరంకు హాజరయ్యే వారు ఆధార్ లేదా ఎన్టీఆర్ వైద్యసేవ కార్డులను తమవెంట తప్పక తీసుకురావాలని కోరారు.

## సమాచార హక్కుచట్టంపై అవగాహన సదస్సు

శాంతిపురం, జులై 21 ప్రభాతవార్త



స్థానిక మండల కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, అధికారులకు సమాచార హక్కు చట్టం 2005పై సోమవారం న్యాయవాది హరిత, ఎంపిడిఒ పిఆర్ కుమార్‌ల అధ్వర్యంలో నిర్వహించారు. స.హ.చట్టం ద్వారా ప్రజలకు అవసరమైన సమాచారాన్ని సకాలంలో అందించాలని సూచించారు. ఈ చట్టం గురించి అన్ని కార్యాలయాల్లో సమాచార అధికారుల వివరాలు ప్రదర్శించాలన్నారు. ఈసందర్భంగా సిబ్బంది అడిగిన పలు సందేహాలను నివృత్తి చేశారు.

## సుపరిపాలన చంద్రబాబుతోనే సాధ్యం



*గంగాధర నెల్లూరు జూలై 21 ప్రభాతవార్త:* రాష్ట్ర కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం సోమవారం మండలంలోని పెద్ద కాల్వ వేల్కూరు పంచాయతీలలో దేశం నాయకులు నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు స్వామిదాసు మాట్లాడుతూ రాష్ట్రంలో సుపరిపాలన కొనసాగాలంటే మరో మారు ప్రజలు తెలుగు దేశం పార్టీకి మద్దతు తెలిపి చంద్రబాబుని ముఖ్యమంత్రిని చేయాలన్నారు. ఉమ్మడి ప్రభుత్వం ఎర్పడి సంవత్సర కాలంలో సూపర్ సిక్స్ పథకాలతో పాటు మరెన్నో సంక్షేమ పథకాలను అందించిందని చినబాబు లోకేష్‌విద్యామంత్రిగా విద్యలో మార్పులు తీసుకొచ్చి ప్రజలకు చేరువవుతున్నారని అన్నారు. అనంతరం ప్రతి గ్రామంలోనూ స్థానిక తెలుగు దేశం నాయకులతో ఇంటింటికి ప్రచారాన్ని నిర్వహించి కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాంబాబు రెడ్డి, చల్లగుడ్ల దీపక్ చౌదరి ఎల్లమరాజు పల్లి బాబు శరవణ దేవసుందరం సునీల్ చౌదరి సుబ్బయ్య బుజ్జి వడివేలు సెల్వంతో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కక్షపూరిత రాజకీయాలు తగవు

కల్లూరు, జూలై 21, ప్రభాతవార్త

ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిపై కక్షపూరిత రాజకీయాల తగవని ఎంపీపీ సురేంద్రనాథ్ రెడ్డి వైసీపీ మండల అధ్యక్షుడు నాద మునిరెడ్డి అన్నారు. పులిచెర్ల మండ ‸లం 106 రామిరెడ్డిగారిపల్లిలో సోమవారం ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టుపై నిరసనగా అంబేద్కర్ విగ్రహా నికి వినతిపత్రం అందజేశారు.. ఈ కార్యక్రమంలో



వైసిపి నాయకులు రాయల్ మోహన్, రెడ్డి బాబుల్లా, గోవిందరెడ్డి, నిరంజన్ రెడ్డి, మురవత్ భాష, వెంకటరమణ, శివకుమార్, ఆనంద, సైఫుల్లా, మునిరత్నం తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు కుటుంబానికి ఆర్థిక సహాయం

చిత్తూరు, జులై 21 ప్రభాతవార్త:



పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తూ మృతి చెందిన ఎస్ఆర్‌పురం పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ ప్రదీప్‌కుమార్ కుటుంబానికి సోమవారం ఎస్పీ మణికంఠ చందోలు సోమవారం ఆర్థిక సహాయం అందజేశారు. చిత్తూరు పోలీసు ఏఆర్ కార్యాలయంలో సోమవారం ఎస్పీ మణికంఠ చందోలు మృతి చెందిన కానిస్టేబుల్ ప్రదీప్‌కుమార్ సతీమణి భువనేశ్వరికి ఐఆర్‌డిఎఫ్ ఫండ్ నుండి రూ.1 లక్ష చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మణికంఠ చందోలు మాట్లాడుతూ బాధిత కుటుంబానికి పోలీసు శాఖ తరపున అన్ని విధాలా సహాయ సహకారం అందజేస్తామన్నారు. చిత్తూరు జిల్లా పోలీసు అసోసియేషన్ అధ్యక్షులు ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.

## జీవ ఎరువులతో అధిక దిగుబడి

యాదమరి, జులై 21 ప్రభాతవార్త:



జీవ ఎరువులతో పంట సాగు చేసిన రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చునని వ్యవసాయ శాఖ జిల్లా వనరుల కేంద్రం అధికారి ప్రసన్నకుమారి పేర్కొన్నారు. మండలంలోని 14 కండ్రిగ గ్రామ సచివాలయంలో సోమవారం జీవ ఎరువులపై శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన లక్ష్మి ప్రసన్న మాట్లాడుతూ రసాయన ఎరువులతో పంటలు సాగు చేస్తే నేల సారం పూర్తిగా పోతుందని జీవ ఎరువులతో వ్యవసాయం చేస్తే అధిక దిగుబడులతో పాటు నేల సారం అధికం అవుతుందన్నారు. మండల వ్యవసాయ అధికారి సిహెచ్ దీప, ఎఇఓ మోక్షీశ్వరి, మండల ఎఇఓ పాల్గొన్నారు.

## సత్వరం సమస్యలకు పరిష్కారం

**- మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్**



చిత్తూరు, జులై 21 ప్రభాతవార్త: ప్రజల నుండి సమస్యలపై అందిన అర్జీలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సత్వరం పరిష్క రించడానికి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్ అధికారులను ఆదేశించారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుండి మున్సిపల్ కమీషనర్‌కు ప్రజా సమస్యలపై 12 ఫిర్యాదులు అందాయి. ఈ ఫిర్యాదులను పరిశీలించిన మున్సిపల్ కమీషనర్ క్షేత్ర స్థాయికి వెళ్ళి సమస్యలను పరిశీలించి సత్వరం పరిష్కరించడానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ ఎ.ప్రసాద్, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ లోకేష్, ఎసిపి నాగేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టంపై అవగాహన పెంచుకోవాలి

పాలసముద్రం, జులై 21 ప్రభాతవార్త: సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని ఎంపిడిఓ సతీష్ అన్నారు. పాలసముద్రం ఎంపిడిఓ కార్యాలయంలో సోమవారం ఎంపిడిఓ సతీష్ పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సమాచార హక్కు చట్టం గురించి తెలుసుకుంటే ప్రతి పని పారదర్శకంగా జరిగే అవకాశం వుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శేఖర్ సమాచార హక్కు చట్టం అంటే ఏమిటి! దానిని ఎలా ఉపయోగించాలి! అనే విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ గిరిజ, ఐకెపి ఎపిఎం కల్పలతారెడ్డి, డిప్యూటీ ఎంపిడిఓ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలను సందర్శించిన నేతలు

రామకుప్పం, జులై 21 ప్రభాతవార్త



మండల కేంద్రం శివార్లలో ఉన్న అంబేద్కర్ గురుకుల పాఠశాలను సోమవారం నేతలు సందర్శించారు. పాఠశాలలో స్నానపు గదులు, మరుగుదొడ్లు సక్రమంగా లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నట్లు సమాచారం తెలుసుకుని ప్రిన్సిపాల్‌తో చర్చించారు. వెంటనే సమస్యలు పరిష్కరించాలని ప్రిన్సిపాల్‌ను కోరారు. పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి వెంకటరామే గౌడు, నేతలు ఆంజనేయరెడ్డి, గుర్రప్ప, శ్రీనివాసులు, సుబ్బన్న, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ప్రకాష్, నేతలు వెంకటేష్, రాఘవేంద్ర పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## మిథున్ రెడ్డి అక్రమ అరెస్టుకు నిరసన తెలుపుతున్న వైకాపా నాయకులు



వెదురుకుప్పం, జూలై 21 ప్రభాతవార్త : రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్ది రెడ్డి మిథున్ రెడ్డిని లిక్కర్ కేసులో అక్రమంగా అరెస్టు చేశారని వెదురుకుప్పం వైకాపా నాయకులు సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మండల ఆ పార్టీ అధ్యక్షులు కామసాని పద్మనాభ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం లిక్కర్ కేసులో ఎలాంటి సంబంధంలేని వ్యక్తిని కక్ష సాధింపు ధోరణితో అరెస్టు చేయడం దారుణమన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి మద్దతుగా ఉన్నవారిపై తప్పుడు కేసులు బనాయించి భయాందోళనకు గురిచేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం వాస్తవాలు తెలుసుకుని మిథున్ రెడ్డిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు చలం పాళ్యం సుకుమార్, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు బట్టే సుబ్రమణ్యం, మండల వైకాపా ఉపాధ్యక్షులు మరకాలకుప్పం రామయ్య, నియోజకవర్గం వైద్య విభాగం అధ్యక్షులు డాక్టర్ కోలార్ ప్రకాష్, మాజీ వైస్‌ఎంపీపీ ధనంజేయులు రెడ్డి, మాజీ సింగిల్ విండో ఛైర్మెన్ లోకనాథ రెడ్డి, నాయకులు భీమశంకర్ రెడ్డి, రామచంద్రా రెడ్డి, శివాజీ, చిరంజీవి రెడ్డి, రమేష్‌రెడ్డి, హేమశేఖర్ రెడ్డి, మాధవరావు, లోకనాథ రెడ్డి, విజయశేఖర్ రెడ్డి, మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

## తహాశీల్దార్‌ను సన్మానిస్తున్న చక్రధర్ సిద్దాంతి

వెదురుకుప్పం, జూలై 21 ప్రభాతవార్త :



తహాశీల్ధార్ బాబును ప్రముఖ జ్యోతిష్యులు డాక్టర్ చక్ర ధర్ సిద్ధాంతి సోమవారం తహాశీల్దార్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శేష వస్త్రంతో ఘనంగా సన్మానించి మెమొంటోను బహుకరించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో ఉన్నత ‸మైన స్థానాలు అధిరోహించాలని కోరుకున్నారు. తహా శీల్దార్‌తోరెవెన్యూసమస్యలతోచర్చించికొన్ని ప్రధాన సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్ళినట్లు చెప్పారు.

## మిథున్‌రెడ్డిని అక్రమ కేసులో అరెస్ట్ చేసిన కూటమి ప్రభుత్వం

సదుం, జులై 21, ప్రభాతవార్త



రాజంపేట ఎంపీ పివి మిథున్ రెడ్డినికూటమి కుట్రలో భాగంగానే తప్పుడు కేసులతో అరెస్టు చేశారని వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి ఆరోపించారు. సోమవారం మండల పరిధిలోని బూరగ మంద పంచాయతీ రామపురంలో వైఎస్ఆర్సిపి నాయకులతో కలిసి ఆయన నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఎలాగైనా నీరుగార్చాలని కూటమి ప్రభుత్వం చూస్తుందన్నారు. కేవలం చంద్రబాబు నాయుడు, లోకేష్ రెడ్‌బుక్ రాజ్యాంగం భాగంగా వైఎస్సార్ సీపీ నాయకుల పై తప్పుడు కేసులు పెట్టాలని చూస్తున్నారనీ చెప్పారు. నిజానికి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఎన్నో తప్పుడు వాగ్దానాలు చేసి ఆ వాగ్దానాలను నిలబెట్టుకోలేక ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత రావడంతో తప్పుడు కేసులు పెట్టడం మొదలు పెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో సదుం మండల వైఎస్సార్ సిపి అధ్యక్షులు చింతల రెడ్డెప్ప రెడ్డి, ఉమ్మడి చిత్తూరు జిల్లా ఐటీ విభాగం అధ్యక్షులు ప్రకాష్ రెడ్డి, ప్రచార కమిటీ రాష్ట్ర కార్యదర్శి నారాయణ రెడ్డి, మాజీ సింగిల్ విండో ఛైర్మన్ తిమ్మారెడ్డి, వైస్ ఎంపీపీ ధనుంజయ రెడ్డి, రమణారెడ్డి, గిరిధర రెడ్డి, మోహన్ రెడ్డి, ఆనంద రెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటస్వామి, మాజీ సర్పంచ్ సయ్యద్ బాషా, మండల కో ఆప్షన్ సభ్యులు ఇమ్రాన్, మైనార్టీ నాయకులు కమృద్దీన్, మస్తాన్, కాలేషా, అంజాద్, జిల్లా యువత ప్రధాన కార్యదర్శి బావాజీ, మండలం యువత అధ్యక్షులు మనోజ్, స్థానిక సర్పంచ్ వెంకటరమణ, ఎంపిటిసి మల్లిఖార్జున మరియు రాష్ట్ర, జిల్లా మండల అనుబంధ విభాగ సభ్యులు మండలంలోని ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు, పెద్దిరెడ్డి కుటుంబ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారమే ధ్యేయం - టిడిపి నాయకులు

పుంగనూరు రూరల్, జూలై 21, ప్రభాతవార్త



పట్టణంలోని 25వ వార్డులో సోమవారం టీడీపీ నా యకులు ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలు సుకున్నారు. నిల్వ నీటి సమస్యలు, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు వంటి అంశాలను వారు వెంటనే మున్సి పల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి దృష్టికి తీసు కెళ్లారు. కమిషనర్ స్పందించి వార్డులోకి వచ్చి పరిశీల నలు జరిపారు. ప్రజలతో కలిసి చర్చించిన ఈ కార్యక్రమంలో సద్దాం హుస్సేన్, సీవీ రెడ్డి, దాదాపీర్, మధుమేఘా సురేష్ రెడ్డి పాల్గొన్నారు.

## మేం బానిసలు కాదు జీతాలు నిర్ణయించండి: అంగన్వాడీలు

పుంగనూరు, జూలై 21, ప్రభాతవార్త



దశాబ్దాల తరబడి ప్రభుత్వాలు బానిసలుగా అంగన్‌వాడి వర్కర్లను ఉపయోగించుకుంటున్నాయని అంగన్వాడి వర్కర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ న్యాయమైన కోర్కెలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం వారు ఆందోళన చేపట్టారు. సోమవారం ఉదయం మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు ప్రాజెక్టు కార్యాలయం వద్ద బైఠాయించి నిరసన తెలిపారు. కనీస వేతనం 26 వేలుగా నిర్ణయించాలని పని గంటలు తగ్గించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. అలాగే, 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళన మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## వేడుకగా శ్రీవారికి స్నపన తిరుమంజనం

పుంగనూరు రూరల్, జూలై 21 ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీ కళ్యాణ వేంకటరమణ స్వామి వారి ఆలయంలో సోమవారం వేద పండితుల నేతృత్వంలో స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహిం చారు. శ్రీవారి వార్షిక పవిత్రోత్సవాల్లో భాగంగా శ్రీదేవి, భూదేవి సమేత కళ్యాణ వేంకటరమణ స్వామి ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా మండపంలో వేంచేపు చేశారు. అనంతరం పాలు, పెరుగు, తేనె, కొబ్బరి నీళ్ళు, చందనాలు, పుష్పాలతో విశేషంగా అభిషేకాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

## ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

రామకుప్పం, జూలై 21 ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలనుఅర్హులైన ప్రజలు సద్వినియోగం చేసుకో వాలని నేతలు మునస్వామి, పట్ర నారాయణ, ఆంజనేయరెడ్డి కోరారు. సోమవారం సుపరిపా లనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని రామకుప్పంలో చేపట్టారు. ఈసందర్భంగా ఇంటింటికీ వెళ్లి అభి వృద్ధి, సంక్షేమ కార్యక్రమాల కరపత్రాలను పంపిణీ చేశారు. సిఎం చంద్రబాబు ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో నేతలు సీతాపతి, జయశంకర్, గిరిదాసు, అవినాష్, బాబు, అల్లిశ్రీను, మంజునాథ్ పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ వర్కర్లకు కొత్త ట్యాబ్‌లు వెంటనే ఇవ్వాలి



**పుత్తూరు రూరల్, జూలై 21 ప్రభాతవార్త:** పుత్తూరు పట్టణంలోని ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ వర్కర్లు యూనియన్ పిలుపు మేరకు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ వర్కర్లు మాట్లాడుతూ అంగన్‌వాడీ వర్కర్లకు ట్యాబ్‌లు వెంటనే ఇవ్వాలని, ఎఫ్ఆర్ఎస్‌ను రద్దు చేయాలని, వేతనాలు పెంచాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలకు 2022లో ఫోన్‌లు ఇచ్చారు 90 శాతం చెడిపోయిందని, యాప్‌లు పని చేయక సొంత సెల్‌ఫోన్లతో పెట్టడం వల్ల మారుమూల ప్రాంతాల్లో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి అంగన్‌వాడీలకు ట్యాబ్‌లు వెంటనే ఇవ్వాలని, లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం సీడీపీవోకి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి వెంకటేష్, అంగన్‌వాడీ వర్కర్లు ముని కుమారి, విజయకుమారి, రాధా, పద్మజ, లలిత, ధనమ్మ, లక్ష్మి, దుర్గ, గంగులమ్మ, కృష్ణవేణి, జయంతి, హైమావతి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## సదాశివేశ్వర ఆలయం ఆస్తులు పరిరక్షించండి




**పుత్తూరు రూరల్, జూలై 21 ప్రభాతవార్త:** పుత్తూరు పట్టణంలోని శ్రీ కామాక్షి సమేత శ్రీ సదాశివేశ్వర ఆలయం ఆసుప్తులు పరిరక్షించాలని సమాచార హక్కుల వేదిక నాయకుడు డిమాండ్ చేశారు. సోమవారం ఆలయం ఎదుట నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయం చుట్టూ పేదల ఇళ్లు తొలగించారన్నారు. ఆ ప్రాంతంలో నేడు చెత్తాచదారాలతో నిండిపోతుందన్నారు. ఆలయ ఆవరణలో ఓ ప్రైవేటు ఏటీఎంకు కేటాయించారన్నారు. అదే ప్రాంతంలో పూల మార్కెట్‌కు కేటాయించాలన్నారు. కోనేరు స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేశారన్నారు. దాన్ని నిరుపయోగంగా వదిలేశారు. ఆలయ ఆస్తులు పరిరక్షించడంలో ఈవో కాలయాపన చేస్తున్నారని, ఆలయ ఆస్తులు పరిరక్షించని పక్షంలో మరో పదిరోజుల్లో ధర్నా చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సమాచార హక్కుల వేదిక సభ్యులు పాల్గొన్నారు.

## ఏపీలో అభివద్ధిని అడ్డుకునేందుకు వైసీపీ కుట్ర

**తిరుపతి హెల్త్, జూలై 21 ప్రభాతవార్త :** ఏపీలో జరుగుతున్న అభివృద్ధిని అడ్డుకునేందుకు జగన్ అండ్ కో బ్యాచ్ వికృత చేష్టలతో కుట్రలకు పాల్పడుతోందని శాప్ ఛైర్మన్ అనిమిని రవి నాయుడు మండి పడ్డారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో ఏపీ అభివృద్ధి జరగలేదని, సీఎం నారా చంద్రబాబు నాయుడు హయాంలో జరుగుతున్న అభివృద్ధిని



వైసీపీ నేతలు అడ్డుకోవాలనుకోవడం దారుణమన్నారు. గత తిరుపతి ఉప ఎన్నికల్లో దొంగ ఓట్లు వేయించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నేతలు మహేష్ యాదవ్, కృష్ణ యాదవ్, తోట వాసు, రంజిత్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత పశు వైద్య శిబిరానికి విశేష స్పందన..



**.రేణిగుంట జులై 21 ప్రభాతవార్త** రేణిగుంట మండలం ఆర్ అగ్రహారం గ్రామంలో రాస్ మహిళా జ్యోతి మ్యూచువల్ బెనిఫిట్ ట్రస్ట్ ద్వారా సోమవారం నిర్వహించిన ఉచిత మెగా పశు వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన రైతులు తమ పశువులను జీవాలను శిబిరానికి తీసుకొచ్చారు. రేణిగుంట ఏరియా వెటర్నరి అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సునీత బృందం పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పశువులకు నాణ్యమైన మేత వేయాలన్నారు. వాటి ఆరోగ్య సంరక్షణపై జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం పశువులకు కడుపులో పురుగులు చనిపోవడానికి మందులు తాగించి, పిడుదులు రాలిపోవడానికి మందు పిచికారీ చేశారు. కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ స్రవంతి, భూపతి, ట్రస్టీ సుబ్బరత్తమ్మ, రాస్ సిబ్బంది గిరి ప్రసాద్, అన్బలగన్, ఇందుమతి, జ్యోతి, స్వాతి, నాగమణి, శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా నాయకుని కుటుంబాన్ని పరామర్శ



**తొట్టంబేడు, జూలై 21 ప్రభాతవార్త** రాజీవ్ నగర్‌లో నివాసముంటున్న వైకాపా మద్దతు దారుడు బండి వెంకటేశ్వర్లు అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం ఆయన మృతదేహానికి వైకాపా ఉమ్మడి చిత్తూరుజిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవనాయుడు నివాళులర్పించారు. కుటుంబానికి పార్టీ ఆసరాగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వారిని ఓదార్చారు. ఆయనతో పాటు పార్టీ మండల అధ్యక్షుడు కోగిల సుబ్రమణ్యం మాజీ ఎంపిపి కోవి చంద్రయ్యానాయుడు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

## ఫ్లై ఓవర్‌ను వెంటనే పూర్తి చేయాలి

**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంటా**



గూడూరు, జూలై 21, ప్రభాతవార్త : గత 13 ఏళ్లగా అసంపూర్తిగా ఉన్న ఫ్లై ఓవర్ బ్రిడ్జిని త్వరి తగతిన పూర్తి చేసి ప్రజలకు వినియోగం లోకి తీసుకురావాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంటా శ్రీనివాసులురెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి నిరసన చేపట్టారు. అనంతరం సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనాకి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2009వ సంవత్సరంలో అనాటి సీఎం డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి గూడూరు ఫ్లై ఓవర్‌కి నిధులు మంజూరు చేశారన్నారు. కాంగ్రెస్ హయాంలో తప్ప మిగతా టీడీపీ, వై.సి.పి ప్రభుత్వాలుఫ్లై ఓవర్‌ను పట్టించు కున్న దాఖలాలు లేవన్నారు. 90 శాతం పూర్తి అయిందని, మిగతా పది శాతం పనులు త్వరిత గతిన పూర్తి చేసి, ప్రజలకు వినియోగంలోకి తేవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రావూరు బ్రహ్మయ్య, సుబ్బరాజు, చిల్లకూరు వేమయ్య, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను వినియోగించాలి : ఏపీఎం



బాలాయపల్లి, జూలై 21 ప్రభాతవార్త : మానవుని ఆరోగ్యం కోసం ప్రకృతి వ్యవసాయం ఉత్పత్తులను పండించి తినాలని ఏపీఓ కిరణ్ తెలిపారు.మండల సమాఖ్య కార్యాలయంలో రైతు సాధికారిక సంస్థ ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఆకుకూరలు, కూరగాయలను ప్రకృతి వ్యవసాయ సిబ్బంది విక్రయించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన కూరగాయల వల్ల ఆరోగ్యంగా ఉంటారని ఆయన తెలిపారు. బాలాయపల్లి మండలంలో నిడిగల్లు, సిద్దాగుంట, గాజులపల్లి, కలగండ, ఊట్లపల్లి గ్రామాలను దత్తత తీసుకొని ఆ గ్రామాలలో సేంద్రియ వ్యవసాయం చేస్తున్నామన్నారు. ఈ ప్రకృతి వ్యవసాయం ద్వారా అధిక దిగుబడులతో మహిళలు ఆర్థికంగా పురభివృద్ధి చెందవచ్చునని ఏపీఓ వై కిరణ్ అన్నారు. ఈ విక్రయలలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది డి. సుబ్బయ్య, వై వరలక్ష్మి, నాగరత్నమ్మ, వై.ధనమ్మ పాల్గొన్నారు.

## ప్రజల అభివృద్ధే కూటమి లక్ష్యం : ఎమ్మెల్యే



నాయుడుపేట, జూలై 21 ప్రభాతవార్త : గ్రామాల్లో ప్రజలను అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని సూళ్ళూరుపేట శాసనసభ్యులు నెలవల విజయశ్రీ తెలియజేశారు. నాయుడుపేట మండలం లోని మర్లపల్లి, అన్నమేడు, వేముగుంటపాళెం,కాలవగట్టు తదితర గ్రామాల్లో నిర్వహించిన సుపరి పాలనలో తొలిఅడుగు కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లడుతూ గ్రామాల్లో బడుగు,బలహీన వర్గాల ప్రజలను అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆమె తెలిపారు.సార్వత్రిక ఎన్నికల్లో సూపర్‌సిక్స్ ద్వారా ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి అమలు చేస్తున్నామని తెలిపారు. గతవైసిపి ప్రభుత్వంలో మద్యం కుంభకోణంలో అవినీతికి పాల్పడిన వైసిపి మాజీమంత్రులు,ఎంపిలు వరుసగా జైలుకు పోతుంటే వైకాపా నాయకులు మతిభ్రమించి కూటమి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట తెదేపా నాయకులు, కార్యకర్తలు అబిమానులు ఉన్నారు.

## ఆర్అండ్‌బి మంత్రిని కలిసిన వినోద్‌రెడ్డి

కోట, జులై 21 ప్రభాతవార్త: రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి జనార్ధన్‌రెడ్డిని సోమవారం కోట మండల మాజీ అధ్యక్షుడు నల్లపరెడ్డి వినోద్‌కుమార్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. గూడూరు బైపాస్ లోని ఏ5 గెస్ట్ హౌస్‌కు మంత్రి జనార్ధన్‌రెడ్డి విచ్చేశారు. వినోద్ కుమార్‌రెడ్డి ఆయనకు కోట రోడ్లపై వినతిపత్రం అందజేశారు. కోటలో నల్లపరెడ్డి జగన్మోహన్‌రెడ్డి ఇంటి నుంచి జరుగుమల్లి గ్రామం ప్రధాన రహదారి వరకు, అలాగే దాదరాయగుంట నుంచి కోటమ్మ గుడి వరకు రోడ్లు అసంపూర్తిగా ఉన్నాయని, నిధులు మంజూరు చేయాలని ఆయన కోరారు.

## యువత సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి : సిఐ



వెంకటగిరి, జూలై 21 ప్రభాతవార్త : సైబర్ నేరాలు పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని సీఐ ఏవి రమణ విద్యార్థులకు సూచించారు. భారతీయ చేనేత శిక్షణ సంస్థను సిఐ పరిశీలించి విద్యార్థులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. సైబర్ నేరాలు రోజురోజుకి పెరుగుతు న్నాయని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు మార్గదర్శ్యాలకు బానిస కాకూడదని చెప్పారు. అందరూ ఉన్నత చదువులు అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు.

## పట్టణంలో అధ్వానంగా ఉన్న రోడ్లు



వెంకటగిరి, జూలై 21 ప్రభాతవార్త : వెంకటగిరి పట్టణంలోని రోడ్లు అధ్వా నంగా ఉండడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. పట్టణంలోని ప్రధాన వీధు ల్లో ఉన్న రోడ్లన్నీ కూడా గుంటలు మెట్టలుగా ఉన్నాయి. ఈ రోడ్లలో నడిచిపోవడం కూడా కష్టంగా ఉందని స్థానికులు వాపోతున్నారు. 14వ వార్డులోని ఆనందపురం రోడ్డు అధ్వానంగా ఉన్న అధికారులు పట్టించుకోవడం లేదని కౌన్సిలర్, ఆర్టిఐ విభాగం నియోజకవర్గ అధ్యక్షులు ఆరి శంకరయ్య తెలిపారు. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని చెప్పారు.

## భూములు చూపించాలని తహశీల్దార్‌కు వినతి పత్రం



వాకాడు, జూలై 21 ప్రభాతవార్త : వాకాడు మండలం తిరుమూరు పంచాయతీ పరిధిలోని చీమల పాడు గ్రామ గిరిజనులుకు చిన్న భూములు చూపించాలంటూ సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమంలో తహశీల్దార్‌కు వినతి పత్రం గిరిజన గ్రామస్తులు ఇచ్చారు. తహశీల్దార్‌కు రామయ్యతో గిరిజనులు మాట్లాడుతూ 1989 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం 25 గిరిజన కుటుంబాలకు 30 నుండి 50 సెంట్లు వరకు భూమికి సంబంధించి పట్టాలు ఇచ్చారు, ఇప్పటివరకు భూమిని చూపించలేదని గిరిజనులు తహశీల్దార్‌కు ముందు తెలిపారు. తహశీల్దార్‌కు రామయ్య స్పందించి సర్వే నంబర్ 72 ను పరిశీలించి న్యాయం చేస్తామని తాసిల్దార్ తెలిపారు.

## రాజ్యాంగంపై విద్యార్థులకు అవగాహన



వెంకటగిరి, జూలై 21 ప్రభాతవార్త: భారత రాజ్యాంగంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని నారాయణ విద్యాసంస్థల ఏజీఎం రియాజ్ తెలిపారు. వెంకటగిరి నారాయణ పాఠశాలలో విద్యార్థుల చేత ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల పోలింగ్ నాయకుల ఎంపికపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ఎన్నికలపై అవగాహన కల్పించాలని తెలిపారు. భారత రాజ్యాంగం గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పాఠశాల కోఆర్డినేటర్ రఘు, ప్రిన్సిపాల్ మహేష్, కోఆర్డినేటర్ ప్రిస్మిల్లా, ఏడీలు రవీంద్ర రాంప్రసాద్ ఏవో మల్లికార్జునలు పాల్గొన్నారు.

## టిడిపి నేతకు ఘన సన్మానం



వాకాడు, జూలై 21 ప్రభాతవార్త: మండల కేంద్రమైన వాకాడు గిరిజన కాలనీలో టిడిపి సీనియర్ నాయకుడు కాటంరెడ్డి రామ లింగారెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం గిరిజన గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. పాత గిరిజన కాలనీ సర్కిల్ వద్ద రామ లింగారెడ్డి జన్మదినం సందర్భంగా గిరిజన గ్రామసులు కేక్ కట్ చేసి పలువురికి పంచిపెట్టారు. కాలనీవాసులు రామలింగారెడ్డికి చాలువ కప్పి పూలమాలు వేసి ఘనంగా జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి తమ నాయకుడు అభిమానంతో గిరిజన గ్రామస్తులు తీన్మార్ వాయించుకుంటూ బాణా సంచాలతో మారుమోగిస్తూ ఆటపాటలతో సంబరాలు జరుపుకున్నారు.

## వాహనాలు తనిఖీ



వాకాడు, జూలై 21 ప్రభాతవార్త: మండల కేంద్రమైన వాకాడు స్వర్ణ ముఖి కట్ట సమీపంలో సోమవారం సబ్ ఇన్స్పెక్టర్ నాగబాబు బృందంతో వాహనాలను చేశారు. ఈ సందర్భంగా వాకాడు ఎస్సై నాగబాబు మాట్లాడుతూ సులూరుపేట వాకాడు సర్కిల్లో వెళ్లే లైసెన్స్ లేని వాహనాలను తనిఖీ చేస్తున్నామన్నారు. అదే విధంగా సూళ్ళూరుపేట నుండి చెన్నైకి వెళ్లే రహదారిలో వాహనాలలో గంజాయి తీసుకొని వెళ్లే అవకాశం ఉందని, ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు అన్ని వాహనాలను ఆపి పరిశీలిస్తున్నామన్నారు. లైసెన్స్ లేని వాహనాలకు ప్రభుత్వ నిబంధన ప్రకారం జరిమానా వేసి రసీదు ఇస్తున్నామన్నారు. వాహనాలకు పూర్తిస్థాయిలో దరఖాస్తు లేకపోతే కేసు నమోదు చేస్తున్నామని తెలిపారు.

## అధాని కృష్ణపట్నం పోర్ట్ సౌజన్యంతో మెడికల్ క్యాంప్



చిల్లకూరు, జూలై 21 ప్రభాతవార్త: మండలం దుగరాజపట్నం మెరైన్ పోలీస్ వారి ఆధ్వర్యంలో గుమ్మల్లదిబ్బ గ్రామంలో అదానీ కృష్ణపట్నం పోర్ట్ వారి సౌజన్యంతో మెడికల్ క్యాంపు నిర్వహించారు. గుమ్మల్లదిబ్బ గ్రామంలో అదానీ కృష్ణపట్నం పోర్ట్‌లోని డాక్టర్లు సుదర్శన్‌రెడ్డి రాఘవన్ తదితర స్టాఫ్ ఆధ్వర్యంలో స్టాఫ్‌తో కలిసి దుగరాజపట్నం పోలీస్ వారు మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపులో గుమ్మల్ల దిబ్బ గ్రామానికి చెందిన సుమారు 200 మందికి డాక్టర్లు పరిశీలించి వారికి ఉన్న జబ్బులకు తగిన మందులు ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో మెరైన్ సిఐ వెంకటేశ్వర రెడ్డి ఎస్ఐ అంజి రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

**వార్తకు స్పందన**

## వీధిలో నీటిని మోటారుతో బయటకు



ఏర్పేడు మండలం బండారుపల్లి వీధుల్లో వర్షపు నీటిపై స్పందించిన రాష్ట్ర టిడిపి అధికార పార్టీ ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి సూచన మేరకు మోటారు పెట్టి వర్షపు నీటిని బయటకు పంపారు. వార్త దినపత్రికలో ప్రచురించిన వార్తకు స్పందించిన, ప్రజలు, అధికారులు సోమవారం వీధుల్లో వర్షపు నీటితో ఇబ్బంది పడుతున్న ప్రజలను దృష్టిలో వుంచుకొని ఎటూ పోలేని నీటిని మోటారు సహాయంతో కొంత నీటిని, కాలువ ద్వారా నీటిని ఊరు బయటకు పంపడం జరిగింది. మాజీ సర్పంచ్ శివశంకర్‌రెడ్డి, సెక్రటరీ బాబు,గ్రామ టిడిపి ఇన్‌చార్జి మణియాదవ్, యం.బత్తిరెడ్డి, టి.మోహన్, నాధముని, సుబ్బారెడ్డి తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎబిఆర్ఎస్ జాతీయ అధ్యక్షుడుగా

**రాస్ ప్రధాన కార్యదర్శి వెంకటరత్నం**



తిరుపతి రవాణ,జూలై 21ప్రభాతవార్త: అఖిలభారత రచనాత్మక సమాజ్ (ఎబిఆర్ఎస్) జాతీయ అధ్యక్షుడుగా రాస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.వెంకటరత్నం నియమితులయ్యారు. మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినిలో సేవాధామ్ ఆశ్రమంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో రాష్ట్రీయసేవాసమితి నుండి డాక్టర్ వెంకటరత్నంని అఖిల భారత రచనాత్మక సమాజ్ ఎన్నుకున్నట్లు అఖిలభారత హరిజన సేవక్ సంఘ్ జాతీయ అధ్యక్షుడు శంకర్‌కుమార్ సన్యాల్ ప్రకటించారు. ఈ సందర్భంగా బీహార్ మాజీ ఎంపి నరేశ్‌యాదవ్ నుండి నియమాక పత్రాన్ని అందుకున్నారు.ఈ పదవి తన బాధ్యతలను ఇంకా పెంచుతుందని డాక్టర్ వెంకటరత్నం సంతోషం వ్యక్తం చేశారు. త్వరలో దేశంలోని అన్ని రాష్ట్రాలకు అధ్యక్షులను నియమించి గాంధీయ వాదాన్ని ,సిద్ధాంతాలను విస్తృత సరచడానికి శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు. అఖిల భారత రచనాత్మక సమాజ్ జాతీయ అధ్యక్షుడుగా నియాకమైన వెంకట రత్నంను రాస్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు, జనరల్‌బాడీ సభ్యులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

## ఎంపీ మిధున్‌రెడ్డి అరెస్టు దుర్మార్గం

కోట, జులై 21 ప్రభాతవార్త: వైసీపీ ఎంపీ, పార్లమెంటు పార్టీ ఫ్లోర్‌లీడర్ పి.మిధున్‌రెడ్డిని అక్రమంగా కూటమి ప్రభుత్వం అరెస్టు చేయడం దుర్మార్గమని వైసీపీ పంచాయతీరాజ్ విభాగం ప్రధాన కార్యదర్శి పాదర్తి రాధాకృష్ణారెడ్డి అన్నారు. ఆయన సోమవారం కోటలో విలేఖరులతో మాట్లాడుతూ ఢిల్లీ రాజకీయాల్లో మాజీ సీఎం వైఎస్ జగన్‌కు మిధున్‌రెడ్డి తోడుగా ఉంటున్నారన్న ఉద్దేశంతో కుట్రకు పాల్పడ్డారని ఆరోపించారు. ఎలాగైనా మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబాలను ఇబ్బంది పెట్టాలన్నదే చంద్రబాబు ఆలోచన అని చెప్పారు. దర్యాప్తునకు ఎంపి మిధున్‌రెడ్డి సహకరించడం లేదని సిట్ వ్యాఖ్యానించడం సరికాదన్నారు. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం అమలవుతుందన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయడం చేతకాక డైవర్షన్ పాలిటెక్స్ చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు.

## అంగన్‌వాడీ కార్యకర్తలు ధర్నా



కోట, జులై 21 ప్రభాతవార్త: కోటలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట సోమవారం ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు ధర్నా చేశారు. ప్రభుత్వం తమను యాప్‌ల పేరుతో మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. ఫోన్లు తీసుకుని లబ్ధిదారుల ఇళ్లకు వెళుతున్నా వైఫై నెట్ కనెక్ట్ కాకపోవడంతో తిరిగి వచ్చేస్తున్నామని తెలిపారు. యాప్‌లో ఫొటో పిక్చర్‌ను అప్‌డేట్ చేయకపోతే సరుకులు ఇవ్వబోమని చెప్పడంతో తమను బాలింతలు, గర్భిణులు అడుగున్నారని చెప్పారు.

## ఫోన్ యాప్ లు వెంటనే రద్దు చేయాలి : సిఐటియు



గూడూరు, జూలై 21 ప్రభాతవార్త : ప్రభుత్వం ఇచ్చిన సెల్ ఫోన్లులలో యాప్‌లు వెంటనే రద్దు చేయాలని, పనిచేస్తున్న ప్రదేశాలలో నెట్ వర్క్ అందుబాటులో, లేకపోవడం. పలు సమస్యల పరిష్కారం కొరకై రాష్ట్ర, జిల్లా కమిటీలు ఇచ్చిన పిలుపులో భాగంగా సోమవారం గూడూరులో స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ముందు ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సి.ఐ.టి.యు) అనుబంధం ఆధ్వర్యంలో నిరసన తెలియజేయడం జరిగింది. ఇకనైనా ప్రభుత్వం స్పందించిపై డిమాండ్లు పరిష్కరించాల్సి ందిగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ లీడర్లు ఎస్.కె ఆసియా బేగం, జె.లక్ష్మి, పి.భారతమ్మ, ఇ.పెంచలమ్మ, బి.ప్రభావతి, కె.రోజా, అలేఖ్య, సి.ఐటియు నాయకులు జోగి.శివకుమార్, బి.వి. రమణయ్య, అడపాల ప్రసాద్, ఎంబేటి చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రికి స్వాగతం పలికిన తెలుగు తమ్ముళ్లు



చిల్లకూరు, జూలై 21 ప్రభాతవార్త: మండలంలోని జాతీయ రహదారిపై ఏర్పాటై ఉన్న ఎ5 హోటల్ నందు సోమవారం రాష్ట్ర రోడ్డు రవాణా శాఖమంత్రి బిసి జనార్దన్‌రెడ్డి గూడూరు పట్టణంలోని జనార్దన్‌రెడ్డి కాలనీలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి విచ్చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా శాసనసభ్యులు పాశం సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో నియోజకవర్గం లోని తెలుగు తమ్ముళ్లు పెద్ద ఎత్తున చిల్లకూర్‌లోని జ్యోతి వద్ద ప్రముఖ పారిశ్రామికవేత తానంకి నానాజీతో కలిసి స్వాగతం పలికి భారీ కారు ర్యాలీగా రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఎస్పి గీత కుమారి, నాయకులు కాటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, దువ్వూరు రాశేఖర్‌రెడ్డి, పెద్దాయి ప్రవీణ్ కుమార్‌రెడ్డి, అరికట్ల మస్తాన్ నాయుడు పూడిపర్తి ప్రవీణ్ కుమార్ రెడ్డి చిలుకూరు పట్టాభి రామ్‌రెడ్డి, రెడ్డి నల్లపరెడ్డి వినోద్ కుమార్‌రెడ్డి, పచ్చ వెంకటేశ్వర నాయుడు, ప్రదీప్ నాయుడు, బొప్పాయి శివకుమార్, మూగ శంకరయ్య, వెంకటకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళ ఆత్మహత్య!

నాయుడుపేట, జూలై 21 ప్రభాతవార్త :పట్టణంలోని రాజగోపాలపురంలో నివాసముంటున్న డబ్బు గుంట సుమతి(30)అనే మహిళ ఆత్మహత్య చేసుకొని మృతిచెందిన సంఘటన ఆలస్యంగా సోమవారం వెలుగులోకి వచ్చింది. పోలీసుల సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. నాయుడుపేట పట్టణంలోని రాజగోపాలపురంలో సుమతి భర్తతో కలిసి నివాసం ఉంటున్నారు. వివాహ మైనప్పటి నుండి సజావుగా సాగిన వారి కాపురం కొంతకాలం నుండి చిన్నచిన్న మనస్పర్ధలతో ఘర్షణ పడేవారు. అయితే సుమతి మేనకూరులోని అరవింద పార్మసి కంపెనీలో ఉద్యోగం చేస్తున్నారు. ఇటీవల కాలంనుండి తనభర్త మాటవినడం లేదని ఆవేదన చెందుతుండేది. ఈక్రమంలో ఆదివారం భార్యభర్తల మధ్య ఏంజరిగిందో తెలియదుగాని మనస్థాపం చెందిన సుమతి ఇంటిలో ఎవ్వరులేని సమయంలో ఫ్యానుకు ఉరివేసుకొని మృతిచెందినట్లు మృతురాలి అన్నదమ్ముడు ప్రసాద్ పోలీసులకు పిర్యాదు చేశాడు. విషయం తెలుసుకొన్న నాయుడుపేట పోలీసులు సంఘటన స్థలంకు చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. పంచనామా నిమిత్తం అంబులెన్స్‌లో నాయుడుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.


## ఎస్ఎల్‌వి గోల్డెన్ సిటీలో తక్కువ ధరలకే ప్లాట్లు

వి.కోట, జూలై 21 ప్రభాతవార్త : వి.కోట పట్టణ సమీపంలో ఉన్న దాసార్లపల్లి వద్ద ప్రజలకు తక్కువ



ధరలకే ప్లాట్లు అందుబాటులో తీసుకువచ్చినట్లు ఎస్ఎల్‌వి గోల్డెన్ సిటీ వెంచర్ యాజమాన్యం తెలిపింది.అన్ని రకాల అనుమతులు పొందామన్నారు. నూతనంగా నిర్మించిన వి.కోట బైపాస్ రోడ్డుకు ఆనుకుని ఈ వెంచర్ రూపొందించామన్నారు. ఫ్లాట్లు కొనేవారికి రుణ సౌకర్యం కల్పించేందుకు సైతం పలు బ్యాంకర్లు ముందుకు వచ్చారన్నారు. చెన్నై - బెంగళూరు ఎక్స్‌ప్రెస్ హైవేకు రెండు కి.మీ.ల దూరంలో, శాంతిపురం, రామకుప్పం మండలాల్లో నిర్మించే ఎయిర్‌పోర్టుకు పది కి.మీ.ల దూరంలో రాకపోకలకు అనువుగా ఈ వెంచర్ ఏర్పాటుచేశామన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలు కొనుగోలు చేసేలా తక్కువ ధరలకే ఫ్లాట్లను విక్రయిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 9686789999, 9845080873, 9448234334, 9980139954 నెంబర్లను సంప్రదించాలన్నారు.


## సబ్ రిజిస్టార్ కార్యాలయంలో గందరగోళం!

రేణిగుంట జూలై 21 ప్రభాతవార్త : రేణిగుంట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సోమవారం గందరగోళ పరిస్థితి నెలకొంది. విశ్వసనీయ సమాచారం మేరకు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అటెండర్ గా విధులు నిర్వహించడానికి వచ్చిన తిరుమలేష్ అనే వ్యక్తిని ప్రవర్తన సరిగా లేని కారణంగా విధుల్లోనికి తీసుకోవడానికి సబ్ రిజిస్టర్ ఆనంద రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో ఆగ్రహించిన అటెండర్ మరో ముగ్గురు వ్యక్తులతో కలిసి సబ్ రిజిస్టర్ పై దాడికి ప్రయత్నించినట్లు ఆరోపణ. దీంతో సబ్ రిజిస్టర్ రేణిగుంట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

## విధులకు హాజరు కాకుంటే చర్యలు తప్పవు: డీఈవో

తిరుపతి విద్య, జూలై 21 ప్రభాతవార్త:జిల్లాలో సుదీర్ఘ కాలం విధులకు హాజరు కాని ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తప్పవని డీఈవో కేవీఎస్ కుమార్ హెచ్చరించారు. ఈ మేరకు సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఓజలి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత శాస్త్రం స్కూల్ అసిస్టెంట్ ఎం సుమకుమారి గత ఏడాది డీసెంబరులో ఒకటో తారీఖు నుంచి విధులు హాజరు కావడం లేదని, అలాగే దొరవారి సత్రం మండలం కల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత శాస్త్ర ఉపాధ్యాయులు ఏ. విశ్వనాథం గత ఏడాది మార్చి 29వ తేది నుంచి విధులకు హాజరు కాలేదని తెలిపారు. తక్షణం సంబంధిత ఉపాధ్యాయులు విధులకు హాజరు కావాలని లేని పక్షంలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## యాగశాల పూజలు

శ్రీకాళహస్తి, జూలై 21 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో జరుగుతున్న చెంగల్వరాయ స్వామి ఉత్సవాల సందర్భంగా సోమవారం యాగ పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఉత్సవాల సందర్భంగా ఆలయంలోని ఈశాన్యమూల వెలసిన యాగశాలలో కలశ స్థాపన చేస్తున్నారు.ఈ నేపథ్యంలో ఆడికృత్తిక మహోత్సవాల నిర్వహణ సందర్భంగా యాగశాలలో కలశాలకు ఆలయ ప్రధాన అభిషేక గురుకుల్ డాక్టర్ స్వామి నాథన్ గురుకుల్ పూజలు నిర్వహించారు.హారతులిచ్చారు.

## ఎస్వీయూ సైన్సు కళాశాలకు ఎస్‌పీటీఈఎల్ ప్రశంస



తిరుపతి విద్య, జూలై 21 ప్రభాతవార్త: జాతీయ విద్యా విధానం 2020లో భాగంగా వర్సిటీలో విద్యార్థులు స్వయంగా ఆన్‌లైన్ ద్వారా శిక్షణ పొందే కోర్సులను స్వయం రూపొందించిన విషయం తెలిసిందే. ఈ కోర్సుల రూపకల్పన, బోధనలో ఐఐటీ, ఎన్ఐటీ, కేంద్రీయ విశ్వవిద్యాలయాలు కీలక భూమిక పోషిస్తున్నాయి. ఇందులో భాగంగా ఎస్వీయూ పీజీ కోర్సులలో స్వయం కోర్సులను ప్రవేశపెట్టింది. 2025 జనవరి, ఏప్రిల్ సెమిష్టర్‌లో వర్సిటీ సైన్సు కళాశాల గణిత విభాగానికి చెందిన ఆచార్య భారతి కీలక భూమిక పోషించారు. ఈ సందర్భంగా ఆమెను ప్రసంసిస్తూ ఎన్‌పీటీఈఎస్ సంస్థ ప్రశంసా పత్రాలు పంపింది. ఈ సందర్భంగా వీసీ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడు, సైన్సు కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పద్మావతి ఆమెను అభినందించారు.

## బలిజ భవన్ కోసం సీఎంకు వినతి



తిరుపతి హెల్త్, జూలై 21 ప్రభాతవార్త : ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడుని తిరుపతి పర్యటనలో భాగంగా తిరుపతి ఎయిర్‌ఫోర్ట్ నందు జనసేన నేత, బలిజ సేవ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ కలిసి తిరుపతిలోని బలిజ భవన్ నిర్మించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ రాయలసీమలో బలిజలు ఎక్కువుగా ఉన్నారని అందులో తిరుపతిలో అధిక సంఖ్యలో బలిజలు ఉన్నారని వారి కోసం బలిజ భవన్‌ను నిర్మించాలని కోరడమైందని తెలిపారు. దీనికి సీఎం సానుకూలంగా స్పందిస్తూ రాబోయే కాలంలో త్వరలో నిర్మాణం చేపడదామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, హస్త కళల ఛైర్మన్ డాక్టర్ పసుపులేటి హరి ప్రసాద్, జనసేన నగర అధ్యక్షులు రాజారెడ్డి, తమ్మినేని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## వెట్టి చాకిరి చేయిస్తే ఉపేక్షింపం : తహసిల్దార్

రేణిగుంట, జూలై 21 ప్రభాతవార్త : అమాయకులను ముఖ్యంగా గిరిజనులను వెట్టిచాకిరికి పెట్టుకుంటే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షింపమని కేసులు పెట్టడానికి కూడా వెనుకాడమని రేణిగుంట తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి హెచ్చరించారు. రేణిగుంట మండలం కరకంబాడి పంచాయతీ తారక రామా నగర్ నందు సోమవారం గిరిజన జంటలైన నాగరాజు, చిత్ర లకు రేణిగుంట తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి వెట్టి చాకిరి నుండి విముక్తి కలిగించారు. తిరుపతి జిల్లా వెంకటగిరి కి చెందిన నాగరాజు, చిత్ర గిరిజన దంపతులకు తారక రామా నగర్‌కు చెందిన ఓ వ్యక్తి 1,30,000 వేల రూపాయలు అప్పుగా ఇచ్చి వారిని బానిసలుగా మార్చుకొని దాదాపు ఒకటిన్నర సంవత్సరం నుండి ఫోటో ప్రేమ్ వర్క్ చేయించుకున్నట్లు తాహసిల్దార్ తెలిపారు. వెట్టి చాకిరి చేయించుకుంటున్నట్లు రెవెన్యూ అధికారులకు సమాచారం అందడంతో అక్కడికి చేరుకున్న తహసిల్దార్ కరకంబాడి తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ బుజ్జి నాయుడు సమక్షంలో గిరిజన జంటకు విముక్తి కలిగించి వెంకటగిరి కి పంపారు.వెట్టి చాకిరికి పెట్టుకున్న వ్యక్తిపై పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేస్తామని తహశీల్దార్ అన్నారు. తహసిల్దార్ తో పాటు రెవిన్యూ ఇన్స్పెక్టర్ జయకృష్ణ ఉన్నారు. తమను వెట్టి చాకిరీ నుండి విముక్తి కలిగించిన తహసిల్దార్ కు గిరిజన దంపతులు ధన్యవాదాలుతో పాటు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆలసత్వం లేకుండా సమస్యలు పరిష్కారం : ఎస్పీ

చిత్తూరు, జులై 21 ప్రభాతవార్త: ప్రజల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో సమస్యలపై అందిన అర్జీలను ఆలసత్వం లేకుండా క్షేత్ర స్థాయిలో పరిశీలించి సత్వరం పరిష్కరించడానికి చర్యలు చేపట్టాలని ఎస్పీ మణికంఠ చందోలు పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పాత పోలీసు కార్యాలయంలో సోమవారం ఎస్పీ మణికంఠ చందోలు ప్రజల నుండి సమస్యలపై వినతిపత్రాలు స్వీకరించారు. చిత్తూరు డిఎస్పీ సాయినాథ్, డిటిసి డిఎస్పీ జె.రాంబాబులు హాజరై ప్రజల నుండి సమస్యలపై మొత్తం 38 అర్జీలు స్వీకరించారు.


ఆర్.ఓ.సి.నెం.456/2022/ఎ1 తేది : 17-7-2025

## తిరపతి నగర పాలక సంస్థ, తిరుపతి

**సీల్డ్ టెండరు మరియు బహిరంగ వేలము ప్రకటన**

తిరుపతి నగరపాలక సంస్థకు చెందిన ఈ క్రింద తెలిపిన వాటికి ఇది వరకు నిర్ణయించిన నెలసరి అద్దెను తగ్గించి సీల్డ్ టెండర్ మరియు బహిరంగ వేలమును నిర్వహించుటకు కౌన్సిల్ తీర్మానము నెం.172, తేది 18-06-2025 నందు ఆమోదించడమైనది. కావున ఈ క్రింద తెలిపిన విధముగా తగ్గించి నిర్ణయించిన నెలసరి అద్దెపై సీల్డ్ టెండర్ మరియు బహిరంగ వేలమును నగరపాలక సంస్థ తిరుపతి నందుగల వి.సి.హాల్ నందు నిర్వహించబడును. టెండర్ షెడ్యూల్ తేది 28-07-2025 నుండి తేది 29-07-2025 వరకు కార్యాలయము పనివేళల యందు జారీ చేయబడును. పూర్తి చేసిన టెండర్లు తేది 30-07-2025న ఉదయం 10.00గంటల వరకు స్వీకరించబడును. తదుపరి సీల్డ్ టెండర్ మరియు బహిరంగ వేలమును కమిషనరు వారిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని బహిరంగ వేలము తేది 30-07-2025న 11.00గంటలకు నిర్వహించబడును. బహిరంగ వేలము పూర్తి అయిన పిదప అందరి సమక్షములో సీల్డ్ టెండర్ తెరవబడును. దరావత్తులను డి.డిల ద్వారా కాని మరియు నగరపాలక సంస్థ ఖజానా నందు చెల్లించిన వాటిని మాత్రమే స్వీకరించబడును.

అందుపై ఈ క్రింద కనపరిచిన 6వ కాలంలోని మొత్తమునకు డిపాజిట్లు కానీ లేక డిమాండ్ డ్రాఫ్టును కమిషనరు, నగర పాలక సంస్థ తిరుపతి వారి పేరు మీద తీసుకొని సీల్డ్ టెండరు మరియు బహిరంగ వేలము పాటలో పాల్గొనవలెను. సదరు సీల్డ్ టెండర్ మరియు బహిరంగ వేలము నందు పాల్గొను వారు జిల్లా గెజిట్లు నందు చూపిన నిబంధనలకు/షరతులకు లోబడి మాత్రమే పాల్గొనవలసిందిగా తెలియజేయడమైనది.

| వ నెం. | లీజు వివరములు | కాలపరిమితి | నిర్ణయించిన నెలసరి అద్దె | పాట సమయము నందు చెల్లించవలసిన దరావత్తు | ఏదేని బ్యాంకు గ్యారెంటీ ధ్రువ పత్రము సాల్వేన్సీ సర్టిఫికేట్ |
|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| 1. | వినాయక సాగర్ పార్కు నందు ప్రవేశ రుసుము వసూలు మరియు పార్కింగ్ రుసుము వసూలు చేసుకొని హక్కులు కొరకు | స్వాధీనము చేసిన తేది నుండి 3 సంవత్సరముల వరకు | 3,00,000/- (అదనముగా 18% జిఎస్‌టి) | 3,00,000/- | 3,00,000/- |
| 2. | వినాయక సాగర్ పార్కులోని గేమ్ జోన్ నిర్వహణకు | స్వాధీనము చేసిన తేది నుండి 3 సంవత్సరముల వరకు | 1,00,000/- (అదనముగా 18% జిఎస్‌టి) | 1,00,000/- | 2,00,000/- |
| 3. | కరకంబాడి మెయిన్ రోడ్డులో బొంతాలమ్మగుడి వద్ద గల షాపింగ్ కాంప్లెక్స్‌లోని రెండవ అంతస్తు ప్రస్తుతము ఉన్న యదాస్థితిలో | స్వాధీనము చేసిన తేది నుండి 5 సంవత్సరముల వరకు | 3,00,000/- (అదనముగా 18% జిఎస్‌టి) | 3,00,000/- | 3,00,000/- |
| 4. | ఇందిరా మైదానములోగల స్పోర్ట్స్ కాంప్లెక్స్ నందు క్రీడాకారుల నుండి నెలసరి రుసుములు వసూలు చేసుకొనే హక్కు కొరకు | స్వాధీనము చేసిన తేది నుండి 3 సంవత్సరముల వరకు | 1,50,000/- (అదనముగా 18% జిఎస్‌టి) | 2,00,000/- | 2,00,000/- |

మిగిలిన వివరములకు కార్యాలయము నందు రెవిన్యూ విభాగములో సంప్రదించవలెను మరియు టెండర్ ఫారం నందు గమనించగలరు.

**కమిషనర్, నగరపాలక సంస్థ, తిరుపతి**